RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, జూలై 23, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 87 | పేజీలు: 8 | వెల : రూ.1



రేపు తెలంగాణలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపు



## ఉత్తరాంధ్రకు గ్రోత్ ఇంజన్ గా భోగాపురం ఎయిర్‌పోర్టు

### ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి: సీఎం చంద్రబాబు

అమరావతి : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో టెలి కాన్ఫరెన్సులో మాట్లాడారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు గ్రోత్ ఇంజన్ గా మారుతుందని ముఖ్యమంత్రి అన్నారు. టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉత్త రాంధ్ర కలలకు రెక్కలు తొడిగేలా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేశాం. ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఇంటింటికీ

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్ పార్టీలోనే త్యాగం ఉంది



మహబూబ్ నగర్, జూలై 22 : దేశం కోసం రక్తం చిందించడం, పదవులను త్యాగం చేయడం గాంధీ కుటుంబానికి కొత్తేమీ కాదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడిని ఖండించారు. నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ల అమ్మకాలు సాగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో మంగళవారం నాడు కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా పార్టీ నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తన సొంత నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో ఏ ఎగ్జామ్ నిర్వహించినా పేపర్ లీకులు అవుతున్నాయని, దాంతో కోట్లాది విద్యార్థుల జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు పోరాడుతుంటే, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా

(మిగతా 2వ పేజీలో)

## వరంగల్ విమానాశ్రయానికి రూ.497 కోట్లు





వరంగల్, జూలై 22 ( వాయిస్ టుడే ) : తెలంగాణలోని వరంగల్ మామ్నూర్ విమానాశ్రయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మామునూరు ఎయిర్‌పోర్టును రూ.496.86 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా రన్‌వే, అప్రాన్, ట్యాక్సీవే మరియు బౌండరీ వాల్ నిర్మాణం వంటి మౌలిక వసతుల పనుల కోసం ప్రాథమిక టెండర్లను కూడా ఏఏఐ విడుదల చేసింది. మామ్నూర్ విమానాశ్రయ నిర్మాణ పనులు భూసేకరణ, అవసరమైన అనుమతుల ప్రక్రియ పూర్తయిన తర్వాతే వేగవంతం కానున్నాయి. మామునూరు ఎయిర్‌పోర్టు ప్రారంభమయ్యే సమయం పూర్తిగా భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యే సమయంపైనే ఆధారపడి ఉంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ స్పష్టం చేసింది. రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ కేంద్రం ఈ వివరాలను వెల్లడించింది. వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.496.86 కోట్ల అంచనాతో అనుమతులు మంజూరు చేసినట్లు కేంద్ర పౌర విమానయానశాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు ఈ సమాధానం ఇచ్చారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయ్యే సమయం అనేది భూసేకరణ, చట్టబద్ధమైన అనుమతులపై ఆధారపడి ఉంటుందన్నారు. ఉడాన్ స్కీమ్ కింద తెలంగాణ నుంచి ఇప్పటివరకు 58 విమాన మార్గాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ అధ్యయనాన్ని ఏఏఐ ఇప్పటికే పూర్తి చేసి, అక్కడ అవసరమయ్యే భూమి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది.రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై స్పందించారు.. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఉమ్మడిగా ఉపయోగించుకోవడానికి ఉన్న అవకాశాలపై ఏఏఐ అధ్యయనం చేసి, అవసరమైన భూమి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు మంత్రి తెలిపారు. పెద్దపల్లిలో ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను ఫిబ్రవరిలోనే సమర్పించినట్లు చెప్పారు. అయితే, భద్రాద్రి కొత్తగూడెంలోని రామవరం, చెంచుపల్లి, సుజాతనగర్ పరిధిలోని స్థలాల్లో ఏఏఐ విచారణ జరపగా, అక్కడ ఉన్న కొండలు, రైల్వే లైన్ల కారణంగా విమానాశ్రయ నిర్మాణం సాధ్యం కాదని తేల్చిచెప్పినట్లు వివరించారు.తెలంగాణలో కొత్తగా ఎలాంటి మెట్రో రైలు ప్రాజెక్టులకూ కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ రాజ్యసభలో బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫస్ట్ ఫేజ్ రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానంలో అమలు చేసిందని, ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద కేంద్ర ఆర్థిక శాఖ రూ.1,204 కోట్లు విడుదల చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎలాంటి మెట్రో ప్రాజెక్టూ అమల్లో లేదని స్పష్టం చేశారు.





## రూ. 56 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శ్రీకారం

**హనుమకొండలో సబ్‌స్టేషన్లు, కార్యాలయ భవనాలకు భట్టి శంకుస్థాపన**

**'పవర్ కట్' అనేదే లేదు.. ఎల్‌నినో సవాలును విజయవంతంగా ఎదుర్కొన్నాం**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**దేశంలోనే తొలి ఎలక్ట్రిసిటీ ఆంబులెన్స్, ౧ 1912 హెల్ప్‌లైన్‌కు ఏఐ సేవలు**

**పునరుత్పాదక ఇంధనంపై దృష్టి పెట్టాలని మంత్రి కొండా సురేఖ సూచన**

హనుమకొండ, జూలై 22 (వాయిస్ టుడే): రాష్ట్రంలో విద్యుత్ రంగ మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రూ.56 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. వాజ్‌పేయి కాలనీ, ఆర్ అండ్ బీ క్వార్టర్స్, విద్యుత్ నగర్, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, హనుమకొండ నూతన సర్కిల్ కార్యాలయ భవనం, టీజీఎన్‌పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఐదో అంతస్తు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం

(మిగతా 2వ పేజీలో)

## అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదు: కేటీఆర్

హైదరాబాద్: అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని, అదే సమయంలో డూప్లికేట్ లేదా అనర్హ ఓటర్లు జాబితాలో ఉండకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో బుధవారం నందినగర్‌లోని తన నివాసంలో కేటీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆధ్వర్యంలోని కమిటీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కేటీఆర్‌కు వివరించింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది ఓటర్ల పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో వారిలో చాలామందిని నోటీసులు జారీ చేసే విభాగంలో చేర్చినట్లు తెలిపారు. అలాంటి ఓటర్లకు నోటీసులు అందిన వెంటనే పార్టీ శ్రేణులు వారికి అవసరమైన మార్గనిర్దేశం చేసి, అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో నిమగ్నం కావాలని కోరిన కేటీఆర్, ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత అసలు పని ప్రారంభమవుతుందని అన్నారు. జాబితాలో పేర్లు ఉన్నవారు, లేనివారిని క్షుణ్ణంగా పరిశీలించి, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, అర్హులైన వారి పేర్ల నమోదు కోసం క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న జిల్లాలను అభినందించిన ఆయన, దీనిని ఒక యజ్ఞంలా భావించి పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇంచార్జీలు, సభ్యత్వ ఇంచార్జీలు, జనరల్ సెక్రటరీలు, కోఆర్డినేటర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల రోజున ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే ప్రతి అర్హ ఓటరును గుర్తించి నమోదు చేయించే బాధ్యతను నిర్వర్తించాలని

(మిగతా 2వ పేజీలో)

వాయిస్

గురువారం, జూలై 23, 2026

# కాంగ్రెస్ పార్టీలోనే త్యాగం ఉంది

విద్యార్థులపై పాశవిక దాడులు చేశారని మండిపడ్డారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచి, పార్లమెంటులో ధర్నా చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై దాడులు చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. పేపర్ లీకేజీలపై జంతర్ మంతర్ వద్ద ప్రశ్నించిన విద్యార్థుల తలలు పగలగొట్టారని, బాధ్యుడైన ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీపై పోలీసులతో దాడి చేయించారని మండిపడ్డారు. యువత కోసం మోదీని గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. 2019 ఇంటర్ ఫలితాల గోల్‌మాల్‌కు కేటీఆర్ బినామీ సంస్థ 'గ్లోబరీనా'నే కారణమని, అది విద్యార్థుల ప్రాణాలను బలిగొందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆ రోజే దానిపై చర్యలు తీసుకుంటే నీట్, సీబీఎస్ఈ పేపర్ లీకేజీలు జరిగేవి కావన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలతో మాట్లాడి కేటీఆర్ ఆ సంస్థకు కాంట్రాక్టులు ఇప్పించారని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేస్తుంటే రక్తం కూడా వచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. యువత పక్షాన, విద్యార్థులకు అండగా నిలిచేందుకు శాంతియుతంగా నిరసన తెలిపినా కేంద్రం అడ్డుకుంటుందని విమర్శించారు. పేపర్ లీక్ బాధ్యులపై చర్యలు తీసుకోని కేంద్ర ప్రభుత్వం, బాధితులైన విద్యార్థులపై మాత్రం లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. కేంద్రం చేసిన తప్పిదాలను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని, ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాడుతోందని దేశం మొత్తం గమనిస్తుందన్నారు. కానీ మోదీ ప్రభుత్వం మాత్రం యువత జీవితాలను గాలికొదిలేసి, కోట్ల రూపాయలు క్యాష్ చేసుకుందని మండిపడ్డారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి, నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



### నన్ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చేతులు కలిపాయి: రేవంత్ రెడ్డి

కొడంగల్: తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ, కేంద్రంలోని బీజేపీ తప్పిదాలను నిలదీస్తున్నందుకే ఆ రెండు పార్టీలు కలిసి తనపై కుట్రలు పన్నుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆ పార్టీలు సిద్ధాంతపరంగా వేరైనా, కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే వారి ప్రధాన లక్ష్యమని.. తన ఓటమి కోసం కలిసి పనిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణపై కొడంగల్‌లో బుధవారం ఉదయం బిఎల్‌ఏలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని, కొడంగల్‌లో నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓట్లను జాబితా నుంచి తొలగించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ యత్నిస్తున్నాయని ఆరోపించారు. ఓటు లేని వ్యక్తి చనిపోయిన శవంతో సమానమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటు విలువ గుర్తించి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలని సూచించారు.ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలో 78 శాతం ఓటర్ల నమోదు పూర్తయిందని, మిగిలిన 22 శాతం మంది నమోదును బిఎల్‌ఏలు సమగ్ర ఇంటింటి సర్వే (ూ×=) ద్వారా త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసి, తనపై కుట్రలు చేసేవారికి తగిన బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రూ. 56 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శ్రీకారం




డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు అత్యాధునిక సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాకాలంలోనూ విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగినా, జలవిద్యుత్ ఉత్పత్తి 2,000 మెగావాట్లు తగ్గినా తెలంగాణ విద్యుత్ వ్యవస్థ ఒకేసారి సుమారు 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసిందని తెలిపారు. రాష్ట్రంలో పవర్ కట్ అనే పరిస్థితి లేదని, ప్రకృతి వైపరీత్యాల వల్ల మాత్రమే తాత్కాలిక అంతరాయాలు ఏర్పడతాయని స్పష్టం చేశారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో 'ఎలక్ట్రిసిటీ అంబులెన్స్' సేవలను ప్రారంభిస్తున్నామని, 1912 హెల్ప్‌లైన్‌ను కృత్రిమ మేధస్సు (AI)తో అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. అత్యవసర విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వాహనాలు, పరికరాలు, నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు.

### లైన్‌మెన్ల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత..

లైన్‌మెన్ల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.1.20 కోట్ల ప్రమాద భీమా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గృహజ్యోతి పథకం కింద 53 లక్షల కుటుంబాల విద్యుత్ బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తోందని, 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఏటా భారీ సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ పురోగతిని వివరించారు. 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు 70 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, 31,448 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు, 35,736 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7.72 లక్షల కొత్త ఎల్టీ కనెక్షన్లు, 771 హెచ్‌టీ కనెక్షన్లు విడుదల చేసి 11 లక్షలకుపైగా వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చినట్లు వెల్లడించారు. అలాగే 1912 కాల్ సెంటర్ ద్వారా 99.74 శాతం ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి విస్తరణపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయడం, ప్రధాన దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేయడం, భద్రకాళి చెరువులో ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, స్టేట్ ఫైనాన్స్ కమిటి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్: తెలంగాణలో మీటర్ మేర పడిపోయిన భూగర్భ జలాలు

**ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో తగ్గిన వర్షపాతం**

**వరి సాగు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచన**

**పరిస్థితిని సమీక్షించేందుకు ప్రభుత్వం 27 మందితో నిపుణుల కమిటీ ఏర్పాటు**

**ప్రజా భవన్‌లో జరిగిన మొదటి సమావేశంలో కీలక అంశాలపై చర్చ**



ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తెలంగాణలో వర్షపాతం గణనీయంగా తగ్గడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను నిరంతరం విశ్లేషిస్తూ, పంటల సరళిలో మార్పుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది. ఇందులో భాగంగానే రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయల వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి సూచించారు. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం సుమారు ఒక మీటర్ మేర క్షీణించిందని ఆయన తెలిపారు. రైతుల ప్రయోజనార్థం జిల్లా స్థాయి ప్రత్యేక సలహాలను, పంటల యాజమాన్య వ్యూహాలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం 27 మంది సభ్యులతో ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అధ్యక్షతన బుధవారం ప్రజా భవన్‌లో ఈ కమిటీ తొలిసారిగా సమావేశమైంది. భారత వాతావరణ విభాగం, ఇక్రిశాట్, ఇకార్-క్రిడా, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలతో పాటు పలు ప్రముఖ సంస్థల నిపుణులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశంలో వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలు, పంటల మార్పిడి, కరవును తట్టుకునే చిరుధాన్యాల సాగు, సమర్థవంతమైన నీటి యాజమాన్యం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి కీలక అంశాలపై నిపుణులు సుదీర్ఘంగా చర్చించారు.

## తెలంగాణ రైతులకు కేంద్రం గుడ్ న్యూస్

# అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

**రబీకి సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఆమోదం**

**సేకరించే ధాన్యం 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు**

**ప్రధాని మోదీకి కృతజ్ఞత తెలిపిన కేంద్రమంత్రులు**



తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో అదనపు పరిమాణంలో వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనాల ప్రకారం, మొత్తం సేకరణ పరిమితిని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ధాన్యం కొనుగోలు కోటాను పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ధాన్యం నిల్వ, రవాణా పరంగా ఎదురయ్యే సవాళ్లు కూడా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ కీలక రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. కేంద్రం నుంచి ఇలాంటి సానుకూల నిర్ణయం వెలువడటం వల్ల మార్కెట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఫలితంగా రైతులు ఆందోళనతో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తదు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అదనపు ధాన్యం సేకరణ ప్రక్రియ, గడువు తదితర అంశాలపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.



## ఎల్లుండి తెలంగాణలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపు**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్**

**ఎన్‌టీఏను రద్దు చేయాలని పట్టు**

**వీవీబీఎస్‌ఏ బిల్లు వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

**ఢిల్లీ పోలీసుల చర్యలపై విచారణకు డిమాండ్**

హైదరాబాద్: దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, అవకతవకలకు నిరసనగా జులై 24న తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు బంద్ వివరాలను వెల్లడించారు. వరుస పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని రద్దు చేయాలని, విద్యా వ్యవస్థ స్వయంప్రతిపత్తికి భంగం కలిగిస్తోందని ఆరోపిస్తున్న వీవీబీఎస్‌ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసుల దాడిపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జులై 24న జరిగే విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యాలు, తల్లిదండ్రులు, మేధావులు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది.

## ఉత్తరాంధ్రకు
## గ్రోత్ ఇంజన్ గా భోగాపురం ఎయిర్‌పోర్టు

తీసు కెళ్లాలి. ప్రతి పౌరుడ్నీ భాగస్వామిని చేయాలి. ఉత్తరాంధ్రకు మణిహారంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిలుస్తుందని అన్నారు. ఆగస్టు 1వ తేదీన అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. ఎయిర్ పోర్టు పాసింజర్ టెర్మినల్ , ఏవియేషన్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఏవియేషన్ హబ్, ఎడ్యుసిటీలను ప్రారంభించుకోబోతున్నాం . అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, చారిత్రాత్మక ఘట్టంగా నిర్వహించుకోవాలి. అల్లూరి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఏపీకి ఓ లాజిస్టిక్స్ కేంద్రంగా గ్లోబల్ కనెక్టివిటీని అందిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి ఇది ఓ గేమ్ చేంజర్. ఎయిర్ పోర్టుతో పాటు ఏఐ డేటా సెంటర్లు, రేర్ ఎర్త్ మినరల్స్ లాంటి ఖనిజాలు ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు టేకాఫ్ అయితే ఉత్తరాంధ్రతో పాటు యావత్ రాష్ట్రానికి కీలక ప్రాజెక్టుగా మారుతుంది. ఈ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులను, యజమానుల్ని గౌరవిస్తూ ఒకమారు ఉచిత విమాన ప్రయాణ అవకాశం కల్పిస్తున్నాం. వచ్చే 9 రోజుల పాటు ఉత్తరాంధ్రలోని ప్రతీ ఇంటా ప్రారంభోత్సవ వేడుక స్ఫూర్తి చేరాలి. ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించే బాధ్యత తీసుకోవాలి. అరకు కాఫీ, ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలు, స్థానిక కళారూపాలను కూడా ఘనంగా ప్రదర్శిద్దాం. విశాఖ ఎకనామిక్ రీజియన్ లో భోగాపురం ఎయిర్ పోర్టు ఎంతటి కీలకమైన పాత్రపోషిస్తుందో ప్రజలకు వివరించి చెప్పాలి. పరిశ్రమలు, టూరిజం, లాజిస్టిక్స్, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

## అర్హులైన ఒక్క ఓటరు కూడా
## జాబితా నుంచి తొలగిపోకూడదు: కేటీఆర్

కేటీఆర్ పేర్కొన్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బూత్ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హ ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, బాజిరెడ్డి గోవర్ధన్, బాల్క సుమన్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు సుమిత్రానంద్, వై. సతీష్ రెడ్డి, అభిలాష్ రంగినేని, ముజీబొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో డీఈ ఇంట్లో
## ఏసీబీ దాడులు.. 14 చోట్ల సోదాలు

**ట్రాన్స్‌కో డీఈ ముత్యం వెంకటరమణపై ఏసీబీ దాడులు**

**ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై సోదాలు**

**హైదరాబాద్‌తో పాటు 14 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు**

**8 ప్రత్యేక బృందాలతో కొనసాగుతున్న సోదాలు**

**ఆస్తులు, బ్యాంకు లావాదేవీల పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు**



తెలంగాణ ట్రాన్స్‌కోలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈ)గా విధులు నిర్వహిస్తున్న ముత్యం వెంకటరమణ లక్ష్యంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేపట్టారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజాము నుంచే ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఏసీబీకి చెందిన ఎనిమిది ప్రత్యేక బృందాలు మొత్తం 14 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని మీనాక్షి స్కై లాంజ్‌లో గల వెంకటరమణ నివాసంతో పాటు, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లు మరియు కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేస్తున్నారు. ఆదాయ వనరులకు మించి ఆయన భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈ దాడులు ప్రారంభించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ సోదాల్లో భాగంగా అధికారులు కీలకమైన ఆస్తి పత్రాలు, బ్యాంకు లావాదేవీల వివరాలు మరియు ఇతర దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తనిఖీలు పూర్తయిన తర్వాత స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం మరియు ఆస్తుల పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. విద్యుత్ శాఖాధికారిపై జరిగిన ఈ దాడులు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# నల్లచెరువులో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు వేగవంతం చేయాలి

## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి :జూలై 22(వాయిస్ టుడే) కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం కూకట్‌పల్లిలోని నల్లచెరువును సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని హైడ్రా అధికారులకు సూచించారు. ప్రధానంగా ప్రజల సౌకర్యార్థం టాయిలెట్లు, తాగునీటి సదుపాయం, ఇండోర్ స్టేడియం, యోగా కేంద్రం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ సంబంధిత శాఖల ద్వారా పనులు చేపట్టడంలో జాప్యం జరిగితే, తన నిధుల ద్వారా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నల్లచెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా హైడ్రా అధికారులు ఆ పనులను కొనసాగించడం అభినందనీయమని అన్నారు. నల్లచెరువు అభివృద్ధికి కృషి చేస్తున్న హైడ్రా కమిషనర్‌తో పాటు అధికారులను ఆయన అభినందించారు. పెండింగ్‌లో ఉన్న టాయిలెట్లు, తాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. దీనిపై హైడ్రా అధికారులు కూడా సానుకూలంగా స్పందించారని చెప్పారు. అలాగే నల్లచెరువు నిర్వహణ బాధ్యతలను జీహెచ్‌ఎంసీకి బదిలీ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ప్రభాకర్, సీనియర్ నాయకుడు తులసీరావు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, హైడ్రా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మూడు రోజులుగా తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా...

### పట్టించుకోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి మున్సిపాలిటీలో గత మూడు నాలుగు రోజుల్లో నుండి మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోనందున పట్టణంలో నీటి సమస్య తీవ్రంగా ఉండి.. ప్రైవేటు ట్యాంకర్ ద్వారా ప్రజలు నీరు తెచ్చుకున్న కూడా పట్టించుకోని ప్రభుత్వానికి నిరసనగా.. మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసినట్లు బోనగిరి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి కొన్ని వార్డులలో మాత్రమే బోర్లు వేసి మిగిలినవార్డులలో ప్రతిపక్ష కౌన్సిలర్లు కోరినప్పటికీ మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోకుండా మిగిలినవార్డులలో బోర్లు వేయడం లేదు. అదేవిధంగా ప్రభుత్వం మరియు నిపుణులు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేవు అని చెబుతున్నా కూడా మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్ణయించి నీటి ఎద్దడి పై తగు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారంరోజు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు.. పట్టణ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండన

### కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: బొజ్జ రాకేష్



నాచారం (వాయిస్ టుడే): ఢిల్లీలో శాంతియుతంగా తమ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి విద్యార్థికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. లాఠీలతో ఉద్యమాలను అణచివేయాలని చూసే పాలకులు ప్రజల తీర్పు నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను బలప్రయోగంతో కాకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు.దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని బొజ్జ రాకేష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన హెచ్చరించారు.

## నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలి : ఆర్టీఏ మెంబర్ సురేష్ లాల్



నాచారం (వాయిస్ టుడే): జాతీయ స్థాయి పరీక్ష నీట్ లీకేజికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆర్టీఏ మెంబర్ నేతికార్ సురేషాల్ డిమాండ్ చేశారు. లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులను నిరసిస్తూ బుధవారం టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ కార్యక్రమానికి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం లాలాపేట నుంచి సురేష్ లాల్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. అంతకంటే ముందుగా ఆయన మాట్లాడుతూ డిల్లీలోని జంతర్మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువకులపై లాఠీ చార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోథీ మౌనం వీడాలన్నారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలన్నారు. గాయపడ్డ వారందికి ఉచితంగానే మెరుగైన వైద్యం అందించి అదుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీనివాస్,సాయి, పురుషోత్తమ్,మల్లేష్ యాదవ్,రామ్ తదితరులున్నారు.

## చలో లోక్ భవన్ నిరసన విజయవంతం.. భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



కూకట్ పల్లి : జూలై 22(వాయిస్ టుడే): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన "చలో లోక్ భవన్" నిరసన కార్యక్రమం విజయవంతమైంది. విద్యార్థుల సమస్యలపై ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ నుంచి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సారథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. విద్య, ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాలను లేవనెత్తే ప్రతి గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు.



## రాహుల్ గాంధీకి మద్దతుగా లోక్‌భవన్ ముట్టడి

### నిరసన ర్యాలీలో నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 22(వాయిస్ టుడే ): ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ మరియు ప్రతిపక్ష శ్రీ రాజ్ భవన్ (లోక్ భవన్) వరకు నిర్వహించిన నిరసన ర్యాలీ మరియు లోక్ భవన్ ముట్టడిలో పాల్గొన్న టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్,అధికార ప్రతినిధి భరత్ గౌడ్, పేట్ బషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్,బౌరంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్కల విజయ్ గౌడ్,జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు హైమావతి రెడ్డి, రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ ఖాన్, గణేష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాధా కృష్ణ,దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివ కుమార్ గౌడ్ మరియు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ ఆందోళన

కుత్బుల్లాపూర్ జులై 22(వాయిస్ టుడే ): ఢిల్లీలో ప్రధానమంత్రి నివాస ముట్టడి సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన ఘటనను నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. షాపూర్ నగర్ నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ప్రతిపక్ష నాయకులపై అనవసర చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ .చేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజ్ కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు,మరియు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి అకాల మరణం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

కుత్బుల్లాపూర్ జులై 22(వాయిస్ టుడే ): భగత్ సింగ్ నగర్‌లోని నారాయణ రెడ్డి నివాసానికి వెళ్లిన కొలన్ హన్మంత్ రెడ్డి, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి నారాయణ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన అకాల మరణం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొలన్ హన్మంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు సద్గతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు భగత్ సింగ్ నగర్ కాలనీ నివాసితులు పాల్గొని నారాయణ రెడ్డికి నివాళులు అర్పించారు.

# ఐపీఎస్ కల్మేశ్వర్ షింగేనవర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు పతకాల పంపిణీ



హైదరాబాద్: జూలై 22 (వాయిస్ టూ డే) : ఏప్రిల్ 26వ తేదీనబి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 1212 మంది విద్యార్థులు 20 నిమిషాల పాటుబి ఎడతెగకుండా బేసిక్ కరాటే ప్రదర్శించి బిగిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ రికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాల పంపిణీ కార్యక్రమం శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బినేవీన్ నాయక్ కరాటే అకాడమీకి చెందిన నిగ్న సింహారెడ్డి, యశ్విత, చందన దినేశ్వర్‌బి అనే నలుగురు విద్యార్థులు రికార్డులో భాగమై సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్మేశ్వర్ షింగేనవర్, ఐపీఎస్, డిప్యూటీ డైరెక్టర్, టి.ఎ.సి. లచిరాం నాయక్, నేవీన్ నాయక్ హాజరై సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, కామాక్షిపురం ప్లే గ్రౌండ్ - రామంతపూర్‌లో ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నందుకు కోచ్ ను శీర్షిక ఐపీఎస్ కల్మేశ్వర్ షింగేనవర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు పతకాల పంపిణీ చేశారు. ఈ రికార్డు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు పతకాల పంపిణీ కార్యక్రమం ను శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్ నాయక్ కరాటే అకాడమీబికి చెందిన బినిగ్న సింహారెడ్డి, యశ్విత, చందన మరియు దినేశ్వర్‌బి అనే నలుగురు విద్యార్థులు రికార్డులో భాగమై సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లల్లోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, కామాక్షిపురం ప్లే గ్రౌండ్ - రామంతపూర్‌లో ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్నందుకు కోచ్ నవీన్ నాయక్ ను ప్రత్యేకంగా అభినందించారు.

RNI No: TGTEL/23/A2549 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 23 జూలై 2026



## ఎంపీ చామల.. వీఆర్వో శివకుమార్ తండ్రి పాడేమోసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పిఆర్వో ఆలేరు మండల శారజిపేట గ్రామానికి చెందిన శివ కుమార్.. తండ్రి రాం నర్సయ్య మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాం నర్సయ్య అంతిమయాత్రలో పాల్గొని పాడేమోసి శివకుమార్ ను ఓదార్చి ధైర్యం నింపారు. శివకుమార్ తండ్రి రాం నర్సయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.



## విధులకు రానివ్వని సర్పంచిపై.. సిబ్బంది చెక్కుపైన సంతకాలు పెట్టని.. ఉపసర్పంచ్ చర్యలు తీసుకోవాలి

**:–గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ళ గణపతి రెడ్డి.. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి):– సిఐటియు ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామ కారోబార్ ను నిధిలోకి తీసుకోవాలని భువనగిరి మండలం నందనం గ్రామంలో సిబ్బంది జీతాల చెక్కుపై సంతకాలు పెట్టని ఉప సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి డిపిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ళ గణపతి రెడ్డి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులుగా కరోబార్లుగా వాటర్ మెన్ గా అనేక రకాల సిబ్బంది గా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది నీ నేడు నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచ్లు రాజకీయ కక్షలు దృష్టిలో ఉంచుకొని ఎలాంటి కారణము లేకుండా విధులకు రానివ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఇప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బంది అనేక పోరాటాలు ఆందోళన చేసి మల్టీపర్పస్ విధానం తొలగించే విధంగా అనేక జీవోలను సాధించుకోవడం జరిగింది ఈ జీవోలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం గ్రామ పాలకవర్గాలకు కూడా ఇవ్వడం జరిగింది అయినా కొంతమంది సర్పంచులు ఉప సర్పంచ్లు రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని తుర్కపల్లి మండలం రుస్తాపురం, గ్రామంలో కారోబార్ భార్య గత ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేసినందుకు కక్షపూరితంగా సర్పంచి అప్పటినుండి ఇప్పటివరకు తొలగించడానికి ప్రయత్నం చేస్తూ విధులకు రానివ్వకుండా చూస్తున్నాడని ఇది సరైన విధానం కాదని దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా భువనగిరి మండలం నందన గ్రామంలో గత ఆరు మాసాల నుండి ఉపసర్పంచి గారు సిబ్బంది వేతనాల పైన సంతకాలు పెట్టకుండా ఇబ్బందులు పెడుతు సిబ్బందిని తొలిగిస్తానని బెదిరిస్తున్నాడని ఇలాంటి చర్యలపైన వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిపిఓ ఎంపిఓ కూడా చర్యలు తీసుకొని కార్మికులకు తగు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ కార్మికులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జాంగిర్ తుర్కపల్లి యూనియన్ మండల అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ నాయకులు రమేష్ శ్రీనివాస్ కృష్ణ లక్ష్మి నర్సయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## భరత్‌నగర్‌లో కలుషిత నీటి సమస్యపై ఆందోళన.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

కూకట్ పల్లి : జూలై 22(వాయిస్ టుడే): కూకట్‌పల్లి పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో కలుషిత నీటి సమస్య, పైప్‌లైన్ లీకేజీలు, దెబ్బతిన్న డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్‌ను వెంటనే మరమ్మతు చేయాలని భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి అధికారులను కోరారు. ఆదివారం ఉదయం వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌తో కలిసి కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో నిర్వహించిన పాదయాత్రలో స్థానికులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని పలు ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్లలో కలుషిత నీరు వస్తోందని, పైప్‌లైన్ లీకేజీల కారణంగా తాగునీరు పెద్ద ఎత్తున రోడ్లపై వృథాగా పారిపోతోందని నివేదించారు. అలాగే అనేక ప్రాంతాల్లో డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, కలుషిత నీటి సమస్య ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా అధికారులు తక్షణమే పైప్‌లైన్ లీకేజీలు, డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ మరమ్మతులు చేపట్టి కాలనీవాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ప్రజల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.






## విద్య,సురక్షిత తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, అక్షరాస్యత, విపత్తు సహాయం.. సమాజ సేవ.. రోటరీ క్లబ్ ప్రథమ స్థానంలో ఉంది

**:– రోటరీ డిస్ట్రిక్ట్ 3150 ఛైర్మన్, పిడిజి ఎకెఎస్ డాక్టర్ రవి వడ్లమాని**

**ఆర్‌సిహెచ్‌ఎన్..అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అంతర్జాతీయ ఇంద్రజాలికులు సామల వేణు ను అభినందించిన...రోటరీ డిస్ట్రిక్ట్ 3150 ఛైర్మన్, పిడిజి ఎకెఎస్ డాక్టర్ రవి వడ్లమాని**

**రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ జోన్ నూతన 63వ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన రొటేరియన్ సామల వేణు**

**సమాజ సేవలో పాలుపంచుకునేందుకు తనకు గురుతర బాధ్యత ను అందించడం సంతోషకరం... రోటరీ క్లబ్ హైదరాబాద్ నార్త్ జోన్ 63వ అధ్యక్షుడు సామల వేణు**




(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– విద్య,సురక్షిత తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, అక్షరాస్యత, విపత్తు సహాయం.. సమాజ సేవ చేయడంలో రోటరీ క్లబ్ ప్రథమ స్థానంలో ఉందని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ రోటరీ డిస్ట్రిక్ట్ 3150 ఛైర్మన్, పిడిజి ఎకెఎస్ డాక్టర్ రవి వడ్లమాని అన్నారు. (ఆర్‌సిహెచ్‌ఎన్) యొక్క చిరస్మరణీయ 63వ పదవీ స్వీకారోత్సవం నాయకత్వం, సేవ మరియు శ్రేష్ఠతకు ఒక పిలుపు.రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ యొక్క 63వ పదవీ స్వీకారోత్సవం కేవలం నాయకత్వ లాంఛనప్రాయ మార్పు కంటే ఎంతో ఎక్కువ. ఇది రోటరీ విలువలు, స్నేహభావం ప్రభావవంతమైన సేవ పట్ల నూతన నిబద్ధతకు ఒక వేడుక. 7--8 మంది మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్లు (పిడిజిలు) మరియు డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ (డిజిఇ) రొటేరియన్ హరిహర ప్రసాద్ (2027--28) హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని నిజంగా చారిత్రాత్మకం చేసింది. ఇది రోటరీ డిస్ట్రిక్ట్ 3150లో ఆర్‌సిహెచ్‌ఎన్ అనుభవిస్తున్న అపారమైన సద్భావన మరియు బలాన్ని ప్రతిబింబిస్తుందని, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ యొక్క నూతన 63వ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన రొటేరియన్ సామల వేణుకి, క్లబ్ కార్యదర్శి రొటేరియన్ వై. సందీప్ రెడ్డి కి, అలాగే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కార్యవర్గ సభ్యులందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నూతన ఆవిష్కరణలు, స్నేహభావం, పరివర్తనాత్మక సేవతో నిండిన ఒక అద్భుతమైన రోటరీ సంవత్సరం వారికి లభించాలని నేను ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.రోటరీ డిస్ట్రిక్ట్ 3150 అందించిన అత్యున్నత నాయకులలో ఒకరైన, ముఖ్య అతిథి మరియు ప్రమాణ స్వీకార ఛైర్మన్, పిడిజి ఎకెఎస్ డాక్టర్ రవి వడ్లమాని చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. వృత్తిరీత్యా చార్టర్డ్ అకౌంటెంట్ మరియు మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ (2001--02) అయిన ఆయన, తన రోటరీ నాయకత్వానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ప్రపంచంలోని అత్యుత్తమ డిస్ట్రిక్ట్ గవర్నర్లలో ఒకరిగా ప్రశంసలు అందుకున్నారు. విద్య, సురక్షిత తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, అక్షరాస్యత, విపత్తు సహాయం మరియు సమాజ అభివృద్ధి రంగాలలో దశాబ్దాల పాటు ఆయన ప్రభావవంతమైన కృషి రోటరీ ప్రస్థానంలో ఉందని, ఆయన రోటరీ యొక్క ప్రతిష్టాత్మక 'సర్వీస్ అబవ్ సెల్ఫ్' అవార్డు గ్రహీత, ఆర్చ్ క్లంఫ్ సొసైటీ సభ్యుడు, మరియు అనేక అంతర్జాతీయ రోటరీ నాయకత్వ పదవులను నిర్వహించారు.ఆయన ప్రసంగం కేవలం ఒక ఉపన్యాసం మాత్రమే కాదని,అది భవిష్యత్తుకు ఒక మార్గసూచిక అని అన్నారు.ఒక నిజమైన రాజనీతిజ్ఞుని వివేకంతో, ఒక మార్గదర్శకుని ఆప్యాయతతో,పిడిజి రవి వడ్లమాని ప్రతి రోటేరియన్‌కు గుర్తు చేశారు. రోటరీ విడివిడి ప్రాజెక్టులకు కాకుండా, అర్థవంతమైన కార్యక్రమాలకు పేరుగాంచాలన్నారు.ఆయన నిరుపేదల జీవితాలను పెద్ద ఎత్తున ప్రభావితం చేసే, సమాజంపై శాశ్వత ముద్ర వేసే సుస్థిరమైన కార్యక్రమాలను రూపొందించడంపై నొక్కి చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికే రోటరీ ఉందని, ఆ బాధ్యతను ప్రతి రోటేరియన్ స్వీకరించాలని ఆయన వాక్చాతుర్యంతో పునరుద్ఘాటించారు.ఆయన మాటలు డిస్ట్రిక్ట్ 3150 భవిష్యత్ నాయకత్వానికి కూడా ఒక శక్తివంతమైన సందేశాన్ని అందించాయి. ప్రెసిడెంట్ రొటేరియన్ సామల వేణు మరియ డిజిఇ రొటేరియన్ హరిహర ప్రసాద్‌లను అభినందిస్తూ, దూరదృష్టి గల నాయకత్వం మరియు సామూహిక నిబద్ధతతో, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ డిస్ట్రిక్ట్ 3150లో నెం.1 రోటరీ క్లబ్‌గా ఎదిగేందుకు పూర్తి సామర్థ్యం ఉందని ఆయన విశ్వాసాన్ని నింపారు. కాబోయే డిస్ట్రిక్ట్ గవర్నర్‌తో పాటు పలువురు మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్లు హాజరుకావడమే ఒక స్ఫూర్తిదాయకమైన విషయం. వారి సామూహిక అనుభవం, మార్గనిర్దేశం మరియు సలహాలు, ఆర్‌సిహెచ్‌ఎన్ (=జనచీ) వినూత్న ఆలోచనలను స్వీకరించడానికి, సేవా ప్రమాణాలను మెరుగుపరచడానికి, స్నేహభావాన్ని బలోపేతం చేయడానికి, మరియు పెరుగుతున్న పోటీ సేవా వాతావరణంలో సమాజం యొక్క పెరుగుతున్న అంచనాలకు సమర్థవంతంగా స్పందించడానికి చోదక శక్తిగా మారాలన్నారు..పిడిజి రవి వడ్లమాని తరతరాల రోటేరియన్లకు నిరంతర స్ఫూర్తిదాయకంగా నిలుస్తూనే ఉన్నారన్నారు. ఆయన వినయం, దూరదృష్టితో కూడిన ఆలోచన, మరియు "స్వార్థం కన్నా సేవ మిన్న" అనే అచంచలమైన నిబద్ధత ఆయనకు డిస్ట్రిక్ట్ 3150లోనే కాకుండా రోటరీ ఇంటర్నేషనల్ అంతటా అపారమైన గౌరవాన్ని సంపాదించిపెట్టాయన్నారు. నిజమైన రోటరీ నాయకత్వాన్ని, వారు చేపట్టిన పదవులతో కాకుండా, సేవ ద్వారా రూపాంతరం చెందిన జీవితాల సంఖ్యతో కొలవవచ్చని ఆయన జీవితం నిరూపిస్తుందన్నారు.

రోటేరియన్లుగా, కొలవగల మరియు స్థిరమైన మార్పును సృష్టించే కార్యక్రమాలను నిర్మించడం ద్వారా,భవిష్యత్ నాయకులను పోషించడం ద్వారా,రోటరీని మునుపెన్నడూ లేనంతగా ప్రాసంగికంగా మార్చడం ద్వారా ఆయన దార్శనికతను మనం స్వీకరిద్దామన్నారు. అధ్యక్షురాలు రొటేరియన్ సామల వేణు కి, డైరెక్టర్ల బోర్డుకు, మరియు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ సభ్యులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. మీ నాయకత్వంలో, పిడిజి డా. రవి వడ్లమాని మరియు డిజిఇ రొటేరియన్ హరిహర ప్రసాద్ వంటి విశిష్ట నాయకుల మార్గదర్శకత్వంతో, ఆర్‌సిహెచ్‌ఎన్ కొత్త శిఖరాలను అధిరోహించి, రోటరీ డిస్ట్రిక్ట్ 3150లో శ్రేష్ఠతకు ఒక ప్రమాణంగా నిలవాలని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. అందరం కలిసి, మనం సేవ చేస్తూ, స్ఫూర్తినిస్తూ, శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తూనే ఉందామన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ జోన్ నూతన 63వ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన రొటేరియన్ సామల వేణు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్లో 24 సంవత్సరాలుగా చేస్తున్న తన సేవలను గుర్తించి తనకు ఈసారి అధ్యక్ష పదవి ఇవ్వడం ఎంతో సంతోషకరమని, అందుకు తాను కృతార్థుడనని, రోటరి క్లబ్ కు మరింత సేవలందించి సమాజ సేవలో పాలుపంచుకునేందుకు తనకు ఈ అవకాశం ఇచ్చిన రోటరీ క్లబ్ డైరెక్టర్లకు అందరికీ పేరుపేరునా సామల వేణు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నన్ను అభినందించిన ఆయా క్లబ్బుల డైరెక్టర్లకు అధ్యక్షులకు మరోసారి శుభాభివందనాలు సామల వేణు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ బి.ఆర్.వి. సుశీల్ కుమార్,రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ మాజీ అధ్యక్షుడు -- ధన్యవాద్ ప్రాజెక్ట్, ఆర్ఐ డిస్ట్రిక్ట్ 3150 లు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీ చార్జి చేసినందులకు మోడీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**బీజేపీ పాలనలో ప్రశ్నాపత్రాల లీకేజీలు నిత్యకృత్యంగా మారాయి**

**-- యాదాద్రి డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు వరుసగా జరుగుతూ, కోట్లాది మంది విద్యార్థుల ఆశయాలు, వారి భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఆలేరు పట్టణంలోని మహాత్మ గాంధీ,బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత నిరసన దీక్ష చేపట్టి,భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ లెక్కల ప్రకారం గత కొన్నేళ్లలో దేశవ్యాప్తంగా 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, ఈ ఘటనల వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర అనిశ్చితి, ఆందోళనలకు గురయ్యారని తెలిపారు. విద్యార్థులు నెలల తరబడి కష్టపడి



చదివి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రశ్నాపత్రాలు లీక్ కావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఇటీవల జరిగిన నీట్ ( నీట్) ప్రశ్నాపత్రం లీక్ కారణంగా పరీక్ష నిర్వహణపై తీవ్ర వివాదం నెలకొని, పరీక్ష రద్దు కావడం వల్ల దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని పేర్కొన్నారు. ఈ అనిశ్చితి, ఆందోళనల నేపథ్యంలో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే పరిస్థితి దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీర్ల అయిలయ్య విమర్శించారు.పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, భద్రత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించలేకపోయిందని అన్నారు.ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు, వారి కష్టం, తల్లిదండ్రుల ఆశలను కాపాడేందుకు ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు చేపట్టి పరీక్షల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించాలని బీర్ల అయిలయ్య కోరారు.

# బిస్లరీ కార్మికుల పోరాటానికి సిఐటియు సంఘీభావం

**బిస్లరీ యాజమాన్యం చట్టవిరుద్ధంగా తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి**

**పరిశ్రమల్లో ఉత్పత్తులు జరగాలంటే కార్మికుల శ్రమశక్తి తోనే సాధ్యం**

**బిస్లరీ యాజమాన్యం మొండివైఖరి వీడాలి లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తాం.**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హెచ్చరిక**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులకు సంఘీభావంగా బియ్యం కిరాణం సరుకులను చుక్క రాములు అందజేశారు. పటాన్చెరువు మండలం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ పరిశ్రమల్లో అక్రమంగా తొలగించిన కార్మికులను తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత 42 రోజుల నుంచి సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు గారు హాజరై బిస్లరీ కార్మికులకు బియ్యం కిరాణం సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి బిస్లరీ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అధ్యక్షతన వహించారు.

ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. బిస్లరీ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను తక్షణమే వీధిలోకి తీసుకోవాలని, బిస్లరీ కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని, యాజమాన్యం మొండివైఖరి మానుకొని కార్మికుల సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. గత 42 రోజులుగా బిస్లరి కార్మికులు పట్టుదలగా సమ్మెలో పోరాటం చేస్తున్నారని అన్నారు.. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం యూనియన్ పెట్టుకుంటే నేరమా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నమని యాజమాన్యం కు కార్మిక శాఖ, పోలీస్ అధికారులకు, జిల్లా అధికారులకు తెలియజేసినప్పటికీ యూనియన్ గుర్తించకపోవడం కక్షపూరితంగా కార్మికులను తొలగించడం దుర్మార్గమని అన్నారు. గత తొమ్మిది నెలలుగా యూనియన్ జనరల్ సెక్రెటరీ ఆఫీస్ బేరర్స్ ఐదు మంది కార్మికులు బయట ఉన్నారని అన్నారు. యాజమాన్యం సమస్యను పరిష్కరించకపోవడంతో కార్మికుల సమ్మెలోకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు దీనికి పూర్తి బాధ్యత బిస్లరీ యాజమాన్యం దే అని అన్నారు. బిస్లరి యాజమాన్యం కక్షపూరితంగా కార్మికులను బాధ పెట్టడం సరైనది కాదని అన్నారు యజమాని పెట్టుబడి పెట్టినంత మాత్రాన పరిశ్రమ ఉత్పత్తులు తీయలేమని కార్మికుల శ్రమశక్తి తోనే సాధ్యం అని అన్నారు. ఇప్పటికే అధికారులను కార్మిక శాఖ మంత్రి లేబర్ కమిషనర్ కలిశామని అన్నారు కార్మికులను రెచ్చగొట్టే విధానం మానుకోవాలని అన్నారు. జాయింట్ లేబర్ కమిషనర్ దగ్గర చర్చలు జరుగుతున్నాయని యాజమాన్యం ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిస్లరీ కార్మికుల అండగా సిఐటియు ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బిస్లరీ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యే వరకు కార్మిక వర్గం అండగా ఉండాలని అన్నారు. గత 42 రోజులుగా పట్టుదలగా సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులు ఇదే ఐక్యతతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

### వివిధ యూనియన్ల నుండి సంఘీభావం మద్దతు

శాండ్విక్ కిర్బీ పెబ్ పెన్నార్ పార్లే వాగ్వాల్స్ సుగుణ పౌల్ట్రీ యూనియన్ల కనాయకులు సంఘీభావ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు జిల్లా కోశాధికారి కె రాజయ్య జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజు కిర్బి యూనియన్ జనరల్ సెక్రెటరీ వి.ఎస్ రాజు, శాండ్విక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ప్రదీప్, పార్లే యూనియన్ జనరల్ సెక్రెటరీ సంతోష్ గౌడ్, పెబ్ పెన్నార్ వర్కింగ్ ఫ్రెండ్ మల్లేష్ జన సెక్రెటరీ శ్రీనివాస్ వాగ్వాల్స్ జనరల్ సెక్రెటరీ ఆఫీజ్ నాయకులు తలారి శ్రీనివాస్ సుధాకర్ మల్లేష్ లకన్ విట్టల్ రాజిరెడ్డి శ్యాంబాబు శంకర్ జైపాల్ మహేశ్వర్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ అరెస్టు, నీట్ (NEET) అక్రమాలపై బీరంగూడలో కాంగ్రెస్ ధర్నా

ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి: కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు (వాయిస్ టుడే) : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ, నీట్ (చీజుజు) పరీక్షలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీరంగూడ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠీచార్జ్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. అలాగే, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసే చర్యలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అమీన్‌పూర్‌లో రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



పటాన్ చెరు (వాయిస్ టుడే) : పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ, అమీన్‌పూర్ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 16. 53 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్--47లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో TGIIC చైర్మన్ డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రి గారితో కలిసి పాల్గొన్నారు. ఈ నిధులతో బీరంగూడ (వార్డు--270), అమీన్‌పూర్ (వార్డు--271) ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ), వర్షపు నీటి కాలువలు, స్మశానవాటిక అభివృద్ధి, సెంట్రల్ మీడియన్ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"

**జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్**



హైదరాబాద్, జూలై 22: కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారవు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీభవన్ ముట్టడితో బీజేపీ నిరసన.. ప్రధాని మోదీకి మద్దతుగా ఆందోళన

కూకట్‌పల్లి, జూలై 22(వాయిస్ టుడే) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారిక నివాసాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో ముట్టడించే ప్రయత్నాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌ను ముట్టడించి నిరసన కార్యక్రమం నిర్వహించింది. మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. దేశానికి ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న గౌరవం, ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసాన్ని ఓర్వలేక ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తూ ఇలాంటి నిరసనలకు దిగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య తీర్పును గౌరవించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొంటూ, ఇలాంటి చర్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి హరి, బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## రుద్రారం శ్రీ గణేష్ సిద్ధి గణపతి దేవస్థానం వినాయక చవితి బహిరంగ టెండర్

పటాన్ చెరు (వాయిస్ టుడే) : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో రుద్రారం శ్రీ గణేష్ సిద్ధి గణపతి దేవస్థానం వినాయక చవితి సందర్భంగా పూల అలంకరణ మరియు రంగులు సున్నములు వేయుటకు మరియు విద్యుత్ దీపాలంకరణ చేయుటకు గాను షీల్డ్ కం బహిరంగ టెండర్ నిర్వహిస్తున్న ఆలయ ఈవో లావణ్య చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బహిరంగ టెండర్లు పర్వదినాలలో పూల అలంకరణకు పి రాజు కౌలంపేట నివాసి రంగులు సున్నము వేయడం కు హెచ్ సిద్ధిరాంరెడ్డి అశోక్ నగర్ నివాసి సొంతం చేసుకున్నారు. విద్యుత్ దీపాలంకరణకు షెడ్యూల్ కొరకు రానందున తదుపరి టెండర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి ఈవో లావణ్య ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## బీసీలపై పెరుగుతున్న అవమానాలు, అకృత్యాలను అరికట్టేందుకు ప్రత్యేక 'బీసీ రక్షణ చట్టం' తీసుకురావాలి

**జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్**

హైదరాబాద్, జూలై 22: దేశంలో బీసీ సమాజంపై రోజురోజుకు పెరుగుతున్న అవమానాలు, కులదూషణలు, సామాజిక వివక్ష, హింసాత్మక ఘటనలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే 'బీసీ రక్షణ చట్టం' తీసుకురావాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... బీసీలపై కులదూషణలను శిక్షార్హ నేరంగా గుర్తించి కఠిన శిక్షలు అమలు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక బీసీ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ మహిళలపై జరిగే అవమానాలు, దాడులపై వేగవంతమైన విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలన్నీరు. కులగణన ఆధారంగా బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిద్యం కల్పించాలన్నారు. తెలంగాణలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు, బీసీ సంక్షేమ పథకాల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల నుంచి శాసనసభ, పార్లమెంట్ వరకు బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. తాము చేపట్టే బీసీ ఉద్యమం ఎవరికీ వ్యతిరేకం కాదని, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, సామాజిక న్యాయం, బీసీల ఆత్మగౌరవ పరిరక్షణ కోసమే అని ఆయన పేర్కొన్నారు. బీసీ సమాజంపై జరిగే ప్రతి అవమానాన్ని చట్టబద్దంగా, ప్రజాస్వామ్యబద్దంగా ఎదుర్కొంటామని, హక్కుల సాధనకోసం బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని రాజేందర్ పటేల్ గౌడ్ పిలుపునిచ్చారు.

VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 23 జూలై 2026



## ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా... ప్రతి ఓటరికి మరియు BLOలకు అండగా...

### MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముందడుగు

పటాన్ చెరు (వాయిస్ టుడే) : Special Intensive Revision (SIR) - 2026 ప్రత్యేక కార్యక్రమంలో దీూాలుగా సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, ANM సిబ్బందికి వారి సేవలను అభినందిస్తూ BRS పార్టీ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు మరియు గొడుగుల కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, SIR--2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న దీూాలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, ూచీవీ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని కోరారు. తమను గుర్తించి నిరంతరం తమకు సేవ చేస్తున్నటువంటి పృథ్వీరాజ్ గారికి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.




## చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

హైదరాబాద్ (వాయిస్ టుడే): ఏఐసీసీ పిలుపు మేరకు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ, నీట్ (చీజుజు) పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన "చలో రాజ్‌భవన్" కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## చదరంగంలో 'రాజా'రిత్విక్




హైదరాబాద్: ఆటపాటల వయసులో సరదాగా చెస్ బోర్డు ముందు కుర్చున్న యువకుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సత్తా చాటుతున్నాడు. ఈ నెల 19న ఫ్రాన్స్ వేదికగా జరిగిన అంతర్జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాన్ని సాధించాడు కొండాపూర్‌కు చెందిన గ్రాండ్‌మాస్టర్ రాజవరం రాజారిత్విక్. ప్రస్తుతం బీటెక్ చదువుతున్నారు. నాన్న శ్రీనివాసరావు విద్యుత్ శాఖ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ దీపిక ఉపాధ్యాయురాలు. చెస్ అంటే ఇష్టం ఉండటంతో తనకన్నా రెట్టింపు వయసున్న పిల్లలపై గెలవడంతో కసి ఏర్పడింది. అప్పటి నుంచి ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటున్నారు.

### ఆటను విశ్లేషిస్తూ..

నగరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతూనే, మరోవైపు రోజూ 6 నుంచి 8 గంటలు చెస్ సాధన చేస్తా. ఉదయాన్నే శారీరక వ్యాయామంతో పాటు బోరిస్ గెల్ఫాండ్ రాసిన పుస్తకాలు, మాగ్నస్ కార్ల్‌సన్, విశ్వనాథన్ ఆనంద్ గేమ్‌లను గంటల తరబడి విశ్లేషిస్తా. ప్రత్యర్థుల పాత గేమ్‌ల డేటాబేస్‌ను స్టడీ చేసి వ్యూహాలు సిద్ధం చేసుకోవడం నా అలవాటు. ఇప్పటి వరకు అంతర్జాతీయ పోటీల్లో ఆరు బంగారం, ఐదు రజతం, రెండు కాంస్య పతకాలు.. జాతీయ స్థాయి పోటీల్లో ఏడు బంగారం, రెండు రజతం, రెండు కాంస్య పతకాలను సాధించా.





# దుబాయ్‌లో ఘనంగా GTF బోనాలు – 2026 మహోత్సవాలు

దుబాయ్: వాయిస్ టుడే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల మహోత్సవాన్ని దుబాయ్‌లోని ఆసియన్ ఫార్మ్ వేదికగా GTF (గ్లోబల్ తెలంగాణ ఫోరం) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రవాస తెలంగాణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించగా, పోతురాజు విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, జానపద కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సమేతంగా పాల్గొన్న తెలంగాణ ప్రజలు ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి ఆశీస్సులు పొందారు.

మహోత్సవం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన GTF కార్యవర్గ సభ్యులు, సేవలందించిన వాలంటీర్లు, డప్పు కళాకారులు, పోతురాజు బృందాలు, బోనాలు సమర్పించిన మహిళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి హాజరై తమ విలువైన సమయాన్ని కేటాయించిన ప్రవాస తెలంగాణ ప్రజలు, కుటుంబ సభ్యులు, ఆహ్వానిత అతిథులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా GTF ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రవాసంలో ఉన్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలను భావితరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రతి ఏడాది బోనాల మహోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత వైభవంగా ఈ ఉత్సవాలను నిర్వహి ంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తూ GTF కుటుంబం సభ్యులందరికీ, ప్రవాస తెలంగాణ సమాజానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.












# ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రం కుట్ర

**రాహుల్ గాంధీని చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోంది..**

**లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ చెలగాటం..**

**నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి**

**నీలం మధు ముదిరాజ్**

పటాన్ చెరు (వాయిస్ టుడే) : దేశంలో ప్రజాస్వామ్యాన్ని పూడ్చిపెట్టి, ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర కుట్రలు చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల తరఫున నిలబడి కేంద్రాన్ని నిలదీస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందులో భాగంగానే ఆయనతో పాటు ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్ట్ చేయిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ తో పాటు ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన 'చలో లోక్ భవన్' నిరసన కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు.

నెక్లెస్ రోడ్‌లోని ఇందిరమ్మ విగ్రహం వద్దకు వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు యువతతో కలిసి ఆయన రాజ్ భవన్ వైపు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం దారుణంగా చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంతో విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. ఈ దారుణమైన వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కక్షసాధింపు చర్యలతో ప్రతిపక్ష నాయకులను జైలుకు పంపినంత మాత్రాన కాంగ్రెస్ పోరాటాలను ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దేశ ప్రజలు, యువత తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వీర్లపల్లి శంకర్, అంబర్ పేట్ ఇంచార్జ్ డాక్టర్ సి రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ , ఎన్ఎస్ యుఐ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు భారీగా పాల్గొన్నారు.

# వన మహోత్సవం-2026లో భాగంగా తానూర్ పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్

## వార్షిక తనిఖీ నిర్వహించి సరిహద్దు భద్రత, నేర నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్‌పై అధికారులకు దిశానిర్దేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 22 : వన మహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ముధోల్ సర్కిల్ పరిధిలోని తానూర్ పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ గారికి పోలీసు అధికారులు పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గార్డ్ ద్వారా జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తానూర్ పాఠశాల విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని సుమారు 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి సంరక్షించినప్పుడే వన మహోత్సవం లక్ష్యం సార్ధకమవుతుందని తెలిపారు. అనంతరం తానూర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ, స్టేషన్ పరిపాలన, శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, బీట్ వ్యవస్థ, సీసీ కెమెరాల పనితీరు, మాల్ఖానా, ఆయుధాగారం, పోలీసు వాహనాలు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారునికి మర్యాదపూర్వకంగా స్పందిస్తూ సత్వర, పారదర్శక, నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి కట్టుబడి ఉండాలని సూచించారు. ముధోల్ సర్కిల్ పరిధిలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న తానూర్ పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని పేర్కొంటూ, అంతర్‌రాష్ట్ర నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన వాహన తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు, పశువుల అక్రమ రవాణా తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మహారాష్ట్ర పోలీసులతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి అంతర్‌రాష్ట్ర నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నాణ్యమైన దర్యాప్తు చేపట్టడంతో పాటు న్యాయస్థానాల్లో శిక్షల శాతం పెరిగేలా దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు. అదేవిధంగా గంజాయి, గుడుంబా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానం, పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ముధోల్ సీఐ రవీంద్ర నాయక్, తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్, తానూర్ పాఠశాల విద్యార్థులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ అరెస్ట్‌ను నిరసిస్తూ నిర్మల్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నా, ర్యాలీ, రాస్తారోకో

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) జూలై 22 : నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థులకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి అరెస్ట్‌ను నిరసిస్తూ, నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ కూచాడి శ్రీహరి రావు గారు నాయకత్వం వహించారు. ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్‌డీఓ కార్యాలయం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్‌డీఓకు వినతిపత్రం సమర్పించి, రాహుల్ గాంధీ గారి అరెస్ట్‌ను ఖండిస్తూ తక్షణమే విడుదల చేయాలని, నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఆర్‌డీఓ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించారు. ఈ సందర్భంగా శ్రీ కూచాడి శ్రీహరి రావు గారు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రీహరి రావు మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ కో ఆప్షన్ నెంబర్ గాజుల రవి , కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ సంఘీభావం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## వేదం ఒలింపియాడ్ విద్యాసంస్థపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

### సి వై ఎస్ ఎస్ యు స్ ఫ్ ఐ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 22 : భైంసా పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న 'వేదం ఒలింపియాడ్' విద్యాసంస్థపై సమగ్ర విచారణ జరిపి, ఉల్లంఘనలకు పాల్పడిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సి వై ఎస్ ఎస్ యు స్ ఫ్ ఐ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సి వై స్ స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్, యు స్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి డి ఈ ఓ) భోజన్న గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వేదం ఒలింపియాడ్ విద్యాసంస్థ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, కనీస గుర్తింపు, అగ్నిమాపక శాఖ అనుమతులు, భవన భద్రతా ధృవపత్రాలు లేకుండానే తరగతులు నిర్వహిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన కనీస ప్రాథమిక ప్రమాణాలు పాటించకుండా పాఠశాలను నడపడం అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

సంబంధిత అధికారుల నుండి చట్టబద్ధమైన అనుమతులు పొందకుండానే "కేంబ్రిడ్జ్", "ఒలింపియాడ్", "ఎక్సలెన్స్", సీబీఎస్ఈ లాంటి ఆకర్షణీయమైన పదాలను వాడుతూ తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల వివరాలను నోటీస్ బోర్డుపై ప్రదర్శించకుండా, ఇష్టానుసారంగా భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.

**డిమాండ్లు:** జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే సదరు పాఠశాలను తనిఖీ చేయాలి.

అనుమతులు, భద్రతా ప్రమాణాలు, పారిశుద్ధ్యం మరియు ఫీజుల వసూళ్లపై సమగ్ర విచారణ జరపాలి. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే యాజమాన్యంపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

నిబంధనలు పూర్తిగా అమలయ్యే వరకు సదరు విద్యాసంస్థ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలి. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా రంగంలో పారదర్శకత మరియు తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ కోసమే తాము ఈ ఫిర్యాదు చేశామని, విద్యాశాఖ అధికారులు దీనిని అత్యవసర అంశంగా పరిగణించి తక్షణమే చర్యలు చేపట్టాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## మునిపల్లి యువజన సంఘం అధ్యక్షులు జయదేవ్ నియామకం



ఝరాసంగం జులై 22 (వాయిస్ టుడే) : మునిపల్లి మండల యువజన సంఘం అధ్యక్షులు జయదేవ్ నియమితులయ్యారని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన పదవీకాలం 2026 జూలై 20 నుండి 2028 జూలై 19 వరకు (రెండేళ్ల పాటు) కొనసాగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ... యువతను సంఘటితం చేస్తూ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని జయదేవ్‌కు సూచించారు.?అనంతరం జయదేవ్ మాట్లాడుతూ... తనకు అప్పగించిన నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి, యువత సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## మువ్వన్నెల జెండ విశిష్టత గూర్చి అవగాహన



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ ఇందిరానగర్ కాలనీలో విద్యార్థిని విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించినాము విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ జెండా గురించి విశిష్టత గురించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ గారు వివరించారు ఒక దేశం యొక్క స్వేచ్ఛకు సార్వభౌమాధికారానికి మరియు ఐక్యతకు ప్రతీక ఆ దేశ జెండా జెండా కేవలం మూడు రంగుల కలయిక మాత్రం కాదు అది మన దేశ సంస్కృతి పోరాట స్ఫూర్తి కి నిదర్శనం ఇట్టి కార్యక్రమంలో విజేతలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్ సుధవేని మురళి గౌడ్ లయన్స్ క్లబ్ సభ్యులు బత్తినిభూమయ్య మ్యకల రమేష్ కాటిపల్లి రాంరెడ్డి ఆదిరెడ్డి దాసరి గంగాధర్ గంప ఆనందం సంకోజి అశోక్ బొమ్మ కంటి నవీన్ కురుమ సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులు దొంతి సతీష్ రాజేశం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వరుణ యాగం పూజ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 22: సకల ప్రాణికోటికి జీవనాధారం నీరు అటువంటిది ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతులతో పాటు జీవరాశులు ఆందోళనలో ఉన్నాయి కావున ఈరోజు అనగా తేదీ.22.07.2026 బుధవారం రోజున శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సకాలం లో వర్షాలుపడి పాడిపంటలు సమృద్ధిగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పం తో ఆలయ అర్చకులు, వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో బాలలయం నుండి వైదికశాల ప్రవేశం అనంతరం గురు ప్రార్థన, వరుణయాగ సంకల్పం, గణపతి పూజ, పుణ్యహవాచణం, నాంది ముఖం, నవగ్రహ మండప వరుణ కళశస్థాపన, అగ్ని ప్రతిష్ట, వరుణ జపములు స్థాపిత దేవతా పూజ హోమములు, పూర్ణహుతి మహాదాశీర్వచనం తో యాగ సమాప్తి నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండి రాష్ట్ర దేశప్రజలు అందరూ ఆనందంగా ఉండాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఈవో అంజని దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గంగ శ్రీనివాస్, సూపరింటెండెంట్ లు శివరాజ్, సంజీవ రావు, స్థానాచార్యులు ప్రధానార్చకులు అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ సాగుతోనే రైతుకు లాభం.. ప్రజలకు ఆరోగ్యం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 22: రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులతో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడిన నాయకులు.. సేంద్రియ సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహంపై చర్చించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు దేశవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోందని, ఈ విధానాన్ని అనుసరించడం ద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం కోసం సేంద్రియ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్న నాయకులు, సేంద్రియ వ్యవసాయ విస్తరణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావుతో పాటు, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎంజేపీ పాఠశాలలో వసతులపై క్షేత్రస్థాయి పరిశీలన ఎంజేపీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే. మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 22: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతులు కల్పించడమే లక్ష్యమని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) బాలుర పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వంటశాల నిర్వహణ, ఆహార నాణ్యతను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, వారికి వడ్డిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై స్వయంగా ఆరా తీశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువులు, వసతి, రోజువారీ అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని ఒక గదిలో 25 మంది విద్యార్థులు ఉండాల్సి వస్తోందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంజేపీ పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రయత్నిస్తానని తెలిపారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో రాజీ పడొద్దని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆకస్మిక తనిఖీతో విద్యార్థులు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు వివరించే అవకాశం లభించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ కౌన్సిలర్లు గంజి రాజు, శశాంక్, సూరి, అర్జున్, సాత్విక్, విఠల్, నరేష్, బీజేపీ నాయకులు రాచకొండ సాగర్ , జమాల్, నారాయణ గౌడ్, కందుల హరీష్, భరత్, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ గోగులమూడి నేటి యువతకు ఆదర్శం : ఎమ్మెల్యే యార్లగడ్డ

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే) : క్రీడా రంగంలో ఒక క్రీడాకారుడుగా, శిక్షకుడిగా, క్రీడా పోటీల న్యాయ నిర్ణీతగా, క్రీడా సంఘ నాయకుడిగా, క్రీడా జర్నలిస్టుగా అన్ని విభాగాల్లో విజయ్ గోగులమూడి విశేషంగా బహుముఖ ప్రతిభను చాటుకున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ప్రశంసించారు . క్రీడారంగం అభివృద్ధికి రాసిన కథనాలు, క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పై రాసిన కథనాలు వల్ల ఉత్తమ జర్నలిస్టుగా పొందిన అవార్డు తో గోగులమూడి విజయ్ ని ఎమ్మెల్యే సత్కరించారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేయగా కృష్ణాజిల్లా గన్నవరం నియోజవర్గానికి చెందిన విజయ్ గోగులమూడి ఉత్తమ తెలుగు క్రీడా జర్నలిస్టుగా ఎంపిక అవటం పట్ల ఎమ్మెల్యే యార్లగడ్డ తో పాటు, ఏపీయూడబ్ల్యూజే కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, కృష్ణాజిల్లా పత్రిక రంగం మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాగళాన్ని తన కలంగా మార్చుకుని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన జర్నలిస్టులకు ప్రతి యేట ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు అందజేస్తుందని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగిపోయే మనస్తత్వం కలిగిన విజయ్ ను గుర్తించి క్రీడారంగానికి అయన చేస్తున్న సేవలను గుర్తుగా అవార్డును అందజేయటం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి క్రీడారంగంలో విజయ్ కుమార్ కి అవార్డు దక్కడం పట్ల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, మిత్రులు, జర్నలిస్టు సంఘాలు కృష్ణాజిల్లా ఏపీయూడబ్ల్యూజే సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభను గుర్తుంచి, ఆదరించి ప్రోత్సాహస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ పని తీరు పట్ల విజయ్ హర్షం వ్యక్తం చేసారు. అలాగే కృష్ణా జిల్లా యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా ఆగష్టు 2వ తేదీన గన్నవరంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో యోగాపోటీలు నిర్వహిస్తున్నట్లు విజయ్ గోగులమూడి తెలిపారు.

## ఆగష్టు 2న గన్నవరంలో జిల్లాస్థాయి యోగాసనా పోటీలు



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చే గుర్తించబడిన యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారముతో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ఆగష్టు 2వ తేదీ గన్నవరంలోని బుద్ధవరం రోడ్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహిస్తున్నారని జిల్లా యోగాసన అధ్యక్షులు పి ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ పోటీలు జిల్లా స్థాయిలో ట్రెడిషనల్ యోగాసన, ఆర్టిస్టిక్ యోగాసన సింగిల్, ఆర్టిస్టిక్ యోగాసన పెయిర్, రిథమిక్ యోగాసన పెయిర్, ఆర్టిస్టిక్ గ్రూపులలో విభాగాల్లో 6వయో విభాగాల్లో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. వయో విభాగాలు సబ్ జూనియర్స్ 10--14 సంవత్సరాలు, జూనియర్స్ 14--18 సంవత్సరాలు, సీనియర్స్ 18--28 సంవత్సరాలు, సీనియర్ ఏ: 28--35 సంవత్సరాలు, సీనియర్ బీ: 35--45 సంవత్సరాలు, సీనియర్ జ: 45--55 సంవత్సరాల జరుగుతాయని అన్నారు జిల్లాలో ఆసక్తి గలవారు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, మెడికల్ సర్టిఫికెట్స్ తో హాజరుకావలన్నారు. పూర్తి వివరాలకు ఆర్గనైసింగ్ కార్యదర్శి సురేంద్రనాథ్ బెనర్జి ని 90108 63810 సంప్రదించాలని కోరారు.

## పోలవరం కాలువపై మోటార్ల తొలగింపును తక్షణమే నిలిపివేయాలి

**గన్నవరం మెట్ట ప్రాంతాన్ని కరువు బారిన పడేయొద్దు: అనగాని రవి డిమాండ్**



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం, పోలవరం కాలువ నుండి గన్నవరం నియోజకవర్గంలోని రైతాంగం సాగునీరు మోటార్ల ధర వేలాది ఎకరాలు సాగు చేసుకుంటున్నారని. కూటమి ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపు చర్యలుగా గత నాలుగు రోజుల నుండి విద్యుత్ కనెక్షన్లు, మోటార్లను బలవంతంగా తొలగించడం దుర్మార్గమని వైయస్సార్ సిపి నాయకులు అనగాని రవి అన్నారు. అదేవిధంగా దీనివల్ల నారుమడులు, వరి పైరులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సాగునీరు లేక భవిష్యత్తులో పంటలు పండించడానికి కూడా అవకాశం ఉండదన్నారు. ఈ ప్రాంత రైతాంగం తమ భూములను పోలవరం కాలువ కోసం తక్కువ ధరకు ప్రభుత్వానికి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అదే రైతాంగం ఈరోజున పోలవరం కాలువ ద్వారా వచ్చే నీటిని సాగుకు వినియోగించకుండా కూటమి ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందన్నారు.

నియోజకవర్గంలోని మెట్ట ప్రాంత రైతులు ప్రయోజనార్ధం వల్లభనేని వంశీమోహన్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కోట్లాది రూపాయలు స్వంత నిధులు వెచ్చించి పోలవరం కాలువపై విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి సాగునీటిని అందించారని గుర్తు చేశారు. అప్పట్లో నియోజకవర్గంలో పోలవరం కాలువపై విద్యుత్ మోటార్లు పెట్టడానికి వీలులేదని అప్పటి ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అడ్డుకున్నారని తెలిపారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న వల్లభనేని వంశీమోహన్ అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి పోలవరం కాలువపై మోటార్లు ద్వారా సాగునీటి విడుదలకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కూడా పోలవరం కాలువ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించారని రవి తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం పోలవరం కాలువపై మోటార్లు తొలగించడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వ చర్యలు వల్ల సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పోలవరం కాలువపై మోటార్లు తొలగింపును వ్యతిరేకిస్తూ నియోజకవరగంలోని రైతాంగం గ్రామాల్లో ఆందోళనకు దిగుతున్నారని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోలవరం కాలువపై మోటార్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మోటార్లు తొలగించడం వల్ల సాగునీరు లేక వర్షాభావ పరిస్తులు కారణంగా నియోజకవర్గంలోనీ మెట్ట ప్రాంతం కరువు పాలిత ప్రాంతంగా మారుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సాగునీటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని అనగాని రవివ హెచ్చరించారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

**కేంద్రమంత్రి కార్యాలయం ముట్టడికి ఠ యత్నించిన కాంగ్రెస్**

**అడ్డుకున్న బీజేపీ శ్రేణులు**

**కమిషనర్ కు పిర్యాదు చేసిన బీజేపీ నేతలు**

**బీజేపీతో పెట్టుకుంటే తడాఖా చూపిస్తాం ఖబర్దార్**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హెచ్చరిక**



కరీంనగర్, జూలై 22(వాయిస్ టుడే): ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళన బాటలోనే,కరీంనగర్‌లోనూ కాంగ్రెస్ నేతలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ కార్యాలయం ముట్టడికి యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.కరీంనగర్ పార్లమెంటు కార్యాలయం వైపు దూసుకొచ్చిన కాంగ్రెస్ శ్రేణులను బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది.వెంటనే అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి,కేంద్ర మంత్రి కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ఘటనపై బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందిస్తూ, నేతలతో కలిసి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.కాంగ్రెస్ నిరసనలను వ్యతిరేకిస్తూ బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి,కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దేశంలో ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తోందని గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు.ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని రాహుల్ గాంధీ రాజకీయ లబ్ధి కోసం దేశ వ్యతిరేక శక్తులతో కలిసి ఆందోళనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.దేశంలో ప్రజా విశ్వాసం కోల్పోయిన చిల్లర పార్టీగా మారిన కాంగ్రెస్,బిజెపిని ఎదుర్కోలేక అశాంతి అల్లర్లు సృష్టించాలని దేశ వ్యతిరేక శక్తులతో కలిసి కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు.నీట్ పరీక్ష విషయంలో తప్పులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం రీ-ఎగ్జామ్ నిర్వహించి ఫలితాలు ప్రకటించినప్పటికీ,ఢిల్లీలో విధ్వంసకర ఆందోళనలు చేపట్టడం సిగ్గుచేటన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన పేరుతో అరాచక రాజకీయాలకు పాల్పడటం హేయనీయమని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ కుట్రపూరిత ఆందోళనలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతుతో బీజేపీ ముందుకు వెళ్తుందని,ఇలాంటి చౌకబారు బెదిరింపులకు బీజేపీ కార్యకర్తలు భయపడరని,బీజేపీతో పెట్టుకుంటే తడాఖా చూపిస్తామని,ఖబర్దార్ అని గంగాడి కృష్ణారెడ్డి హెచ్చరించారు.కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని,బిజెపిని ఎదుర్కునే దమ్ము లేక విద్రోహశక్తులతో కలిసి దేశంలో అశాంతి అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తుందని,బిజెపి జోలికి వస్తే వదిలిపెట్టేది లేదని,దీటుగా బదిలిస్తామని నగర మేయర్ కోలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావులు ఘాటుగా హెచ్చరించారు.కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయాన్ని కాంగ్రెస్ శ్రేణులు ముట్టడించడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు చెప్పారు. పనికిమాలిన రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని,దీటుగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



## భూపతి పూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రెండవ గిరిప్రదక్షిణ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గల గుట్టపై స్వయంభూ గా వెలసి భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి అవతార తిరునక్షత్రం సందర్భంగా బుధవారం భక్తులు గోవింద నామాలతో, జై శ్రీరామ్ నినాదాలతో గిరిప్రదక్షిణ చేసారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్, భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మినారసింహ స్వామి వారి గుట్ట చుట్టు రెండవ గిరిప్రదక్షిణ చేసారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణాచార్యులు, కాకుస్తం వెంకటకృష్ణమాచార్యులు మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెలకు ఒక సారి వచ్చే స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటున్నాడని అన్నారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండగట్టు గిరిప్రదక్షిణ ప్రారంభైన నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం రావడంతో దేవుడి అనుగ్రహం తో తేది:25/06/2026 న పరాభవనామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. వచ్చే ఆగష్టు-19 బుధవారం స్వాతి నక్షత్రం సందర్బంగా మూడవ గిరిప్రదక్షిణ కలదని కావున భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు.



## బిఎల్ వోల పాత్ర అభినందనీయం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 12,14 బిఎల్ వో లు మాద సుజాత, అల్లే అనురాధ ఎన్నికల సంఘం చేపట్టిన ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తిచేసిన సందర్భంగా వారిని రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, గ్రామ సర్పంచ్ మీనుగు గంగు- లు శాలువాలతో ఘనంగా సన్మానించి రూ. 2000 ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం, సమయపాలన, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలు సేకరించి, అవసరమైన పత్రాలు పరిశీలించి ఓటర్ జాబితా సవరణలో 100 శాతం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మిగతా బిఎల్వోలు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తునికి రంజిత్, పంచాయతీ కార్యదర్శి రాజేష్,జిపివో దశ కుమార్,కారోబార్ రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట క్రీడా పాఠశాలలో ఉచిత సీటు సంపాదించిన విజ్ డమ్ విద్యార్థి



రాయికల్ ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లో విస్డం స్కూల్ రాయికల్ చెందిన 3వ తరగతి విద్యార్థి సమ్మెట విరాట్ నా/నా మల్లయ్య పోరుమల్ల వాస్తవ్యుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో 4 వ తరగతి లో ప్రవేశం పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్లో సీటు సంపాదించిన విద్యార్థులకు నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య భోజనం వసతితో పాటు ఉచిత శిక్షణ కూడా ఉంటాయన్నారు.ప్రతి సంవత్సరం మా విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర స్థాయి లో రాణిస్తూ పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకువస్తున్నారని,పోటీల్లో పాల్గొనాలంటే పాఠశాల తో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరం అని,ఇక ముందు కూడా క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు పాఠశాల నుండి ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం ఉంటాయని అన్నారు. ఉచిత సీటు సంపాదించిన విద్యార్థి విరాట్ ను పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎం రాజురెడ్డి డైరెక్టర్ నివేదిత రెడ్డి లు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి లు రవీష్ రెడ్డి, సునీత విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులకు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ మెళకువలను వివరించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై -22 (వాయిస్ టుడే): చందుర్తి ఎల్‌నినో ప్రభావం నేపథ్యం లో రైతులకు క్షేత్ర స్థాయి లో మెళకువలను వివరించి, తక్కువ నీటి తో సాగు అయ్యే ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్. వ్యవసాయ కళాశాల విద్యార్థులకు సూచించారు. చందుర్తి మండలం మల్యాల గ్రామం లో నిర్వహించిన గ్రామ సభ లో బుధవారం పాల్గొన్న అనంతరం అక్కడికి వచ్చిన జిల్లెల్ల లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.వ్యవసాయ విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులు తాము చదువుకున్న శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను, మెళకువలను క్షేత్ర స్థాయి లో రైతులకు చేర వేయడం లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పుస్తకాల్లో నేర్చుకున్న విషయాలను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా, గ్రామాల్లో రైతులను నేరు గా కలుసుకుని వారి సమస్య లను తెలుసుకోవాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పరిష్కారాలను సూచించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు ఒకే పంట పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రయోజనాలను, సాగు పద్ధతులను రైతులకు వివరించాలని అన్నారు విత్తనాలను ఎప్పుడు విత్తాలి, తక్కువ నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలను రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక గ్రామాన్ని లేదా కొంతమంది రైతులను ఎంపిక చేసుకుని అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యంలో మైసమ్మ తల్లి బోనాల వేడుకలు



సిరిసిల్ల, జూలై 22 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణ పురపాలక సంఘ కార్యాలయం లో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యం లో నిర్వహించిన మైసమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, 17వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో ఆషాఢమాస బోనాల పండుగకు విశిష్ట స్థానం ఉందన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికులు సమాజ శ్రేయస్సు కోసం నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.మైసమ్మ తల్లి చల్లని దీవెనలతో రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధి గా పండాలని, వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే పారిశుధ్య కార్మికులు ఇలాగే ఐక్యతతో పండుగలను నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని, వారికి మైసమ్మ తల్లి ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు డప్పు చప్పుళ్ల నడుమ మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు భక్తి, సంప్రదాయాల నడుమ కన్నుల పండుగ గా నిర్వహించుకున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నేతలు

**నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహించాలి**

**డిసిసి చీఫ్ డాక్టర్ మేడిపల్లి సత్యం**

**గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శాంతి యుత నిరసన**

**డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అరెస్ట్**




కరీంనగర్, జూలై 22(వాయిస్ టుడే):లోక్ సభ ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ మరియు ప్రతిపక్ష నాయకుల అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తో ఏఐసీసీ మరియు టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్,కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ రోడ్డులో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శాంతి యుత నిరసన కార్యక్రమానికి, చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే పిసిసిఎస్సి విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు,కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య హాజరయై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నిరసన దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈ దేశంలో దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాస్తే ఆ పరీక్ష లీకేజీకి బాధ్యులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే క్యాబినెట్ నుండి తొలగించాలని ఈ లీకేజీ అంశంపై పార్లమెంటులో సుదీర్ఘమైన చర్చ జరపాలని మొన్న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మంది విద్యార్థులు శాంతియుత నిరసన చేపడితే ఈ దేశంలోని ప్రధాని మోడీ,హోం మంత్రి అమిత్ షా ప్రభుత్వం ఆ విద్యార్థి యువతపై విచక్షణ అహితంగా దాడులు చేసినారో మనమంతా చూసాము.ఈ విషయంపై స్పందిస్తూ నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న స్వయంగా లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకులు ప్రధాని ఇంటి ముందు బైఠాయించి జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువతపై దాడులు చేసినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలని నీట్ పేపర్ లీకేజీకి కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అమిత్ షా క్షమాపణ చెప్పాలి నరేంద్ర మోడీ పదవి నుండి తప్పుకోవాలి అని డిమాండ్ చేస్తే రాహుల్ గాంధీతో పాటు ఇతర నాయకులపై దాడులకు పాల్పడి అరెస్టులు చేయడం జరిగింది.ఎంతోమంది తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి తమ పిల్లలను చదివిస్తే విద్యార్థులు నిద్రాహారాలు మానేసి ఉజ్వల భవిష్యత్తు కోసం తన కలలను నిజం చేసుకోవడానికి నీట్ పరీక్షలు రాస్తే ఆ పేపర్ లీకేజీకి పాల్పడి ఎంతో మంది విద్యార్థుల చావులకు కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే రాజీనామా చేయించాలని,చేతకాని ప్రధాని నరేంద్ర మోడీ పదవి నుండి తప్పుకోవాలి దేశ హోంమంత్రి అమిత్ షా ఈ దేశానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ టిపిసిసి పిలుపు మేరకు విద్యార్థులకు మద్దతుగా కరీంనగర్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్నాము.ఈ ఉద్యమం ఇప్పుడే ఆగదు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ గొంతు నొక్కినంత మాత్రాన మేము వెనుకడుగు వేయబోము.రాహుల్ గాంధీ నాయకత్వంలో విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేంతవరకు మా ఉద్యమం,ఆందోళన కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్,ఎండి తాజ్, ముత్యం శంకర్ గౌడ్,గడ్డం విలాస్ రెడ్డి,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్,కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్,వెన్నం రజిత రెడ్డి,కల్లపల్లి బాలరాజు,గంట శ్రీనివాస్ కళ్యాణి, చాడగొండ బుచ్చిరెడ్డి,నునావత్ భాస్కర్ నాయక్,పర్వత మల్లేశం,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వరాల నర్సింగం, కాంతల జగన్ రెడ్డి,పడాల అజయ్ గౌడ్,బండారు రమేష్ గౌడ్,ముస్తాక్ హైమద్,కామ్ రెడ్డి రామ్ రెడ్డి,కిమ్ ఫహాద్,మూల రవీందర్ రెడ్డి,ఇమ్రాన్, మాదాసు శ్రీనివాస్,కిరణ్ రెడ్డి,నిహాల్, సామ్రాట్,కుంభాల రాజు కుమార్,మంద మహేష్,గడప శ్రీనివాస్,మామిడి సత్యనారాయణ రెడ్డి,ముక్క భాస్కర్, మార్కరాజు,పొన్నం మధు,వేముల శ్రీనివాస్,హర్ష మల్లేశం,మూల కృష్ణారెడ్డి, సురేందర్ రెడ్డి,కోడూరి రవీందర్ గౌడ్, జువ్వాడి అమరేందర్ రావు,ఉప్పరి రవి,జల్లోజు శ్రీనివాస్, సత్తినేని శ్రీకాంత్,కర్రె పావని,గడ్డం శ్రీరామ్,జువ్వాడి అమరేందర్రావు,నందగిరి రవీంద్ర చారి,కోల రమేష్,పంజాల శ్రీనివాస్ గౌడ్,గడ్డం తిరుపతి రెడ్డి,పోనగంటి రవీందర్, అశోక్,కనకం కుమార్,వైనాల సత్యనారాయణ,పురుమల్ల మనోహర్, చిలుక హనుమంత రెడ్డి,లింగంపల్లి లింగారావు,షబానా మహమ్మద్ అనీఫ్, సెహన్నా,గండి గణేష్,గండి శ్యామ్,సలీం బాయ్, జ్యోతి రెడ్డి,కరీం,శ్రీరాముల రమేష్, జాఫర్, రాజేశ్వరరావు, హసీనా, ఖలీమ్ మొద్దున్, హాజీ,మాసూమ్ ఖాన్, సోహెల్, మాలోతు మహాలక్ష్మి,ఆసిఫ్ ఖాన్,యనమల మంజుల,మాజీద్ అలీ ఖాన్,కొల్లూరి కిరణ్,ఇమ్రాన్ ఘని పాల్గొన్నారు.



## భగత్ నగర్ చోరీ కేసు ఛేదించి బాధితులకు న్యాయం చేయాలి

**దోపిడీకి గురైన బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పిన యాదగిరి సునీల్ రావు**

కరీంనగర్, జూలై 22(వాయిస్ టుడే): నగరంలోని భగత్ నగర్‌లో భగత్ సింగ్ విగ్రహం చౌరస్తా వద్దగల ఒక ఇంట్లో చొరబడి కుటుంబ సభ్యులను బంధించి దోపిడీకి పాల్పడ్డారు.విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి,కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు దోపిడీ జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూఇంట్లో ముగ్గురు మహిళలు, ఒక పెద్ద మనిషి మాత్రమే ఉన్న సందర్భాన్ని చూసి దొంగలు రెచ్చిపోయి,ఆ పెద్ద మనిషి అజ్మత్ అలీ అలియాస్ మున్నాభాయ్, మహిళను ఒకరిని బంధించి భయాందోళనలకు గురిచేశారు.మహిళ నోట్లో గుడ్డలు కుక్కి ఇంట్లోని వస్తువులను చిందరవందర చేసి,బీరువాలు పగలగొట్టి బంగారం,నగదును దోచుకెళ్లారని అన్నారు.బాధితులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 50 తులాల బంగారం అపహరణకు గురైందని అలాగే,చిట్టీల ద్వారా వచ్చిన సుమారు రూ. 20 లక్షల నగదును కూడా దొంగలు ఎత్తుకెళ్లారని వివరించారు.ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించి ఆయన వెంటనే కరీంనగర్ సీపీ గారితో ఫోన్‌లో మాట్లాడారని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకునే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కరీంనగర్ సీపీ కూడా స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు.పోలీస్ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ఈ కేసుపై లోతైన విచారణ ప్రారంభించిందని చెప్పారు. దొంగలను కచ్చితంగా పట్టుకుని, ప్రజల సొత్తును రికవరీ చేస్తారన్న పూర్తి విశ్వాసం మాకు ఉందని అన్నారు.ఇలాంటి ఘటనల వల్ల ప్రజల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టి, వారిలో నమ్మకాన్ని,భద్రతాభావాన్ని కలిగించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని,కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు ఆ దిశగా పనిచేయాలని తెలియజేశారు.నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు చేరుకున్నారని సమాచారం ఉంది.సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు.దొంగలు మాట్లాడిన భాష,వారి ప్రవర్తన ఆధారంగా వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారా? లేక స్థానికులతో వారికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోందని, రాబోయే ఒకటి, రెండు రోజుల్లోనే పోలీసులు ఈ కేసును పూర్తి స్థాయిలో ఛేదించి, బాధితులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి రేణుక- శ్రీనివాస్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా బోయిన్‌పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

కరీంనగర్, జూలై 22(వాయిస్ టుడే): మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తూ అభివృద్ధి బాటలో నడిపించిన వినోద్ కుమార్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆశించారు.కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి దీటుగా కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు,కార్పొరేటర్లు, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్,యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్,వాల రమణారావు, ఐలేందర్ యాదవ్,అజిత్ రావు, సదానంద చారి,జెడ్పి మాజీ కో ఆప్షన్ మెంబర్ జమీలుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నగర ప్రెసిడెంట్ సౌకత్ అలీ,నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,నగర యూత్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ సంపత్ రావు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,కార్యకర్తలు పాల్గొన్నారు



## అమృత న్యూరో హాస్పిటల్‌లో ఘనంగా ప్రపంచ మెదడు దినోత్సవ కార్యక్రమం

జమ్మికుంట జూలై 22 (వాయిస్ టుడే) : ప్రపంచ మెదడు దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణం లోని అమృత న్యూరో హాస్పిటల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ మెదడు దినోత్సవం థీమ్ Brain Health: Access for All (మెదడు ఆరోగ్యం -- అందరికీ అందుబాటులో)లి గా ప్రపంచ న్యూరాలజీ సమాఖ్య (WFN) ప్రకటించింది.

ఈ సందర్భంగా డా. భరత్ ఆర్ (MBBS, MD, DM Neurology), న్యూరో ఫిజీషియన్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.4 బిలియన్ మంది ఏదో ఒక నాడీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. స్ట్రోక్, మూర్ఛ (ఎపిలెప్సీ), మైగ్రేన్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స పొందితే ప్రాణాలను కాపాడటంతో పాటు శాశ్వత వైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, రక్తపోటు మరియు మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. “మెదడు ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు. మెదడు ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా అవగాహన పెంపొందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత” అని డా. భరత్ ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అమృత న్యూరో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి, ఎన్ సి ఎస్ టెక్నీషియన్ ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్లు అఖిల్, శ్రావణి, పి ఆర్ ఓ లు శ్రీకాంత్, రంజిత్, నర్సింగ్ సిబ్బంది, రిసెప్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ యువజన మోర్చా జిల్లా అధ్యక్షులుగా సంగ నరేష్

కరీంనగర్,జూలై 22(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులుగా చొప్పదండి పట్టణానికి చెందిన సంఘ నరేష్ ను నియమిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.బీజేవైఎం నూతన అధ్యక్షులుగా నియమితులైన నరేష్ మాట్లాడుతూ జిల్లాలో బీజేవైఎం బలోపేతానికి,యువతలో దేశభక్తి, జాతీయతా భావం పెంపొందించడానికి సామాజిక సేవ లో యువతను భాగస్వామ్యం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తననియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణా రెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునిల్ రావు,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్ రావు,బిజేవైయం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ లకు రాష్ట్ర,జిల్లా పార్టీ పెద్దలకు, నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు ఉంటేనే ‘ఫైర్ ఎన్ఓసి’ మంజూరు చేయాలి

**కరీంనగర్ జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం**



కరీంనగర్,జూలై 22 (వాయిస్ టుడే):నగర పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు,విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు ఉంటేనే ఫైర్ ఎన్ఓసి మంజూరు లేదా రెన్యువల్ చేయాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్రంగా డిమాండ్ చేశారు.నేషనల్ బిల్డింగ్ కోడ్ మరియు తెలంగాణ అగ్నిమాపక చట్టం ప్రకారం అవసరమైన ఫైర్ స్ప్రింక్లర్లు, అలారాలు,అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకులు,వెడల్పాటి అత్యవసర ద్వారాలు ఉన్న భవనాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు కరీంనగర్ జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రైవేట్ సంస్థల్లో భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఫైర్ నిబంధనలకు లోబడి ఉంటేనే రెన్యూవల్స్ మరియు కొత్త అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ నగరంలో వెలిసిన అనేక ప్రైవేట్ ఆసుపత్రులు,పాఠశాలలు మరియు కళాశాలలు కనీస అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేశాయని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇరుకైన భవనాల్లో అత్యవసర ద్వారాలు కూడా లేకుండానే వ్యాపారాత్మకంగా పెద్ద ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి భవనాల్లో వైద్యం కోసం వచ్చే పసిపిల్లలు,రోగుల ప్రాణాలకు మరియు చదువుకునే వేలాది మంది విద్యార్థుల జీవితాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందన్నారు.గతంలో నిబంధనలను సరిగ్గా పరిశీలించకుండానే కొన్ని సంస్థలకు ‘ఫైర్ ఎన్ఓసి’లు మంజూరు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు.ప్రస్తుతం ఈ సర్టిఫికెట్ల రెన్యూవల్ ప్రక్రియ జరుగుతున్న తరుణంలో భవనాలను అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు.భద్రతా ప్రమాణాలు లేని భవనాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్ఓసి మంజూరు చేయకూడదు.నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులు, విద్యాసంస్థలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోకుండా ముందస్తుగా అడ్డుకోవాల్సిన బాధ్యత అగ్నిమాపక శాఖపై ఎంతైనా ఉంది. అధికారి ఇచ్చిన హామీ మేరకు నిబంధనలు కఠినంగా అమలు చేయాలని,ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు అనుమతులు మంజూరు చేస్తే ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్’ పార్టీ ఆధ్వర్యంలో బాధితులు మరియు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతాం అని హెచ్చరించారు.



## నీట్ పేపర్ లీకేజ్‌ని ఖండిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా

హుజూరాబాద్ జూలై 22 (వాయిస్ టుడే): బుధవారం రోజు హుజరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సొల్లు బాబన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కొలిపాక శంకర్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజాస్వామ్య సంఘాలలో భాగమైన బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయబద్ధంగా జరుగుతున్న విద్యార్థుల ధర్నాను భగ్నం చేస్తూ విద్యార్థులను అరెస్టు చేయడాన్ని ఖండించినారు. ఈ నిరసనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే ,ప్రియాంక గాంధీ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని ఇంటిని ముట్టడి చేయడానికి ప్రయత్నించగా వారిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి పోటీ పరీక్షల పేపర్లు ఎలాంటి లీకేజీ కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని పేర్కొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 23 జూలై 2026

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండలో 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమం**

**కేంద్రంపై మంత్రి పొన్నం విమర్శలు**

**నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

హనుమకొండ జిల్లా, జూలై 22 (వాయిస్ టుడే): దేశ యువతకు నాణ్యమైన విద్య, పారదర్శకమైన పరీక్షా విధానం, సమాన అవకాశాలు కల్పించడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ బద్ధమైన బాధ్యత అని, అయితే కేంద్ర ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కిషన్‌పురలో నిర్వహించిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల రద్దు, రీ-ఎగ్జామ్స్ వంటి ఘటనలు వరుసగా జరుగుతూ లక్షలాది మంది విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు నెలల తరబడి కష్టపడి చదివి పరీక్షలు రాసిన తర్వాత ప్రశ్నాపత్రాల లీకులతో వారి శ్రమ వృథా కావడం బాధాకరమన్నారు.



నీట్-యూజీ 2026 పరీక్ష వివాదం దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో అనిశ్చితి నెలకొల్పిందని, పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలు పరీక్షా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అనేక మంది విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయ్యారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు దేశాన్ని కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ నేతలను అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని అన్నారు. పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ అంశంపై సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని పేర్కొన్నారు. దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు.

దేశవ్యాప్తంగా జరుగుతున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాల్లో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చిన మంత్రి, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ యువతతో కలిసి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. పరీక్షా వ్యవస్థపై యువతకు విశ్వాసం కల్పించేలా పారదర్శకమైన, నిష్పక్షపాతమైన, భద్రమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశ యువత కలలను కాపాడే బాధ్యత ప్రతి ప్రభుత్వంపై ఉందని, యువత హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, యువజన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి, చైర్మన్ ప్రశాంత్ కుమార్**

జమ్మికుంట జూలై 22 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, బజ్జీ బండ్లు, తోపుడు బండ్ల నిర్వాహకులతో పాత మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్లు ఇవ్వకూడదని, ఆకులు లేదా పర్యావరణహిత పాత్రల్లో మాత్రమే ఆహారాన్ని అందించాలని సూచించారు. టీ స్టాళ్లలో టీని గాజు లేదా స్టీల్ గ్లాసుల్లో మాత్రమే అందించాలని తెలిపారు. ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు లేదా ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే రూ.1,000 నుంచి రూ.2,000 వరకు జరిమానా విధించడంతో పాటు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బజ్జీ బండ్ల నిర్వాహకులు మెయిన్ రోడ్డుపై ఉన్న వైట్ లైన్ దాటకుండా, తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. దుకాణాల ఎదురుగా బండ్లు నిర్వహించుకున్నప్పుడు సంబంధిత యజమానులకు ఎలాంటి కిరాయి చెల్లించవద్దని తెలిపారు. హోటల్ యజమానులు, బజ్జీ బండ్లు మరియు తోపుడు బండ్ల నిర్వాహకులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, జవాన్లు, హోటల్ యజమానులు, బజ్జీ బండ్ల నిర్వాహకులు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ అరెస్టుపై కదంతొక్కిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**- విద్యార్థులపై లాఠీ ఛార్జ్,కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్..**

**- గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ..**

హుజూరాబాద్, జూలై 22 (వాయిస్ టుడే): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేపర్ లీకులు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని,శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి,విద్యార్థులకు మద్దతుగా లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీనీ అరెస్ట్ చేయడం దుర్మార్గమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గాంధీనగర్ కార్ఖానా గడ్డ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,గ్రంథాలయ ఛైర్మెన్ సత్తు మల్లేశం,సుడా మాజీ ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర అధ్యక్షుడు అంజన్ కుమార్,కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి యువత ప్రధాన బలమని చెప్పిన ప్రధాని మోదీ ఆ యువతపై దాడి చేయించడం సమంజసంకాదని,వారి పక్షాన కోట్లాడుతున్న ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. భేషరతుగా నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ కు సంబంధించి వ్యవహారంపై పార్లమెంట్ లో చర్చ జరగాలని,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు. అనంతరం గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీయగా,పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని బీజేపీ అవలంభిస్తున్న తీరుపై వ్యతిరేక నినాదాలు చేశారు. స్థానికంగా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఈ విషయంపై పార్లమెంట్ లో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తొర్రూరు, జులై 22 వాయిస్ టుడే : బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సహకారంతో మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బంగారు రమేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. సుమారు 120 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసిన మెడికేర్ హాస్పిటల్, బాలవికాస సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు. మన గ్రామానికి సేవలు అందించడమే కాకుండా వారి ఆస్పటల్ కి వచ్చిన వారికి కూడా ఉచితంగా షుగర్,బీపీ పరీక్షలు చేస్తామని, ఓపి ఫీజు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నర్మెట్టి రాము, వైద్యసిబ్బంది కీర్తి,శిరీష బాలవికాస కోఆర్డినేటర్ ఎం. శోభారాణి, ఎం.సరిత,వార్డు మెంబర్ గణేష్,జీవన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నిరసన ( గెరావ్ ) కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వన్నాల వెంకటరమణ

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 22 : హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం నుండి గాంధీ భవన్ వరకు బుధవారం జరిగిన నిరసన (గెరావ్) కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు. ఢిల్లీలో మంగళవారం ప్రధాని నివాసం ను ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తెలంగాణలో తమ తప్పును ఎండగడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ను మరియు ఇతర శాసనసభ్యులు , రాష్ట్ర నాయకులతో ప్రెస్ మీట్ లో పాల్గొన్న అనంతరం రాష్ట్ర బీజేపీ కార్యాలయం నుండి గాంధీ భవన్ వరకు కొనసాగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ ను పోలీసులు అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

ఈ సందర్బంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత నీచమైన వ్యవహారంగా ప్రవర్తిస్తుందని ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య. ఒకవైపు ఢిల్లీలో ప్రజాస్వామ్యం ముసుగులో విధ్వంసాలు సృష్టిస్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం. పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తలను ఎవరూ భయపెట్టలేరు. కాంగ్రెస్ అప్రజాస్వామిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి , పాల్వాయి హరీష్ బాబు , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కసం వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బసవ లక్ష్మి నర్సయ్య, అధికార ప్రతినిధి డాక్టర్ ప్రభ మరియు రాష్ట్ర బీజేపీ నాయకులు, రాష్ట్ర మహిళ నాయకులు, పదాధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడుప మహేష్ కుటుంబానికి మంత్రి కొండా సురేఖ పరామర్శ



వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 22 : వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఎనుమాముల 14వ డివిజన్ పరిధిలో ఇటీవల జరిగిన పెట్రోల్ దాడిలో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త అడుప మహేష్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి వారి నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచిస్తూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మంత్రి వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్, రాష్ట్ర యువ నాయకులు గోపాల నవీన్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హనుమకొండ, జూలై 22 (వాయిస్ టుడే): ఢిల్లీలో నీట్ పరీక్ష అక్రమాలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను అరెస్టు చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా హనుమకొండ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి కొండా సురేఖతో కలిసి భట్టి విక్రమార్క నిరసన వ్యక్తం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని, అరెస్టు అప్రజాస్వామికం అని అన్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీతో కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నదని, న్యాయం కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని విమర్శించారు. నీట్ అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజల సమస్యలను వినకుండా ప్రశ్నించే వారిపై అరెస్టులు, దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేశ ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



## హనుమకొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**నిరుద్యోగ భరోసా ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్ ఆవిష్కరణ**

**50వ జన్మదినం.. 50 కిలోల కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నేతలు**

హనుమకొండ, జూలై 22 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో దివ్యాంగుల సహకార సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం రూపొందించిన 'నిరుద్యోగ భరోసా' ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం 50 కిలోల కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణ రెడ్డి, అరూరి రమేష్, మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, నేషనల్ మోటివేషన్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అనంతరం కేసీఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని, కేటీఆర్ రెండో శ్రేణి నగరాలకు కూడా పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన ఉద్యమం ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందన్నారు. లక్షా 65 వేల ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ ప్రచారం చేసుకోలేదని, ఎన్నికల హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నిరుద్యోగులను నిరాశపరిచిందని ఆరోపించారు. యువత ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయానికి నీటి సరఫరా విషయంలో ప్రభుత్వం విఫలమైతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. నిరుద్యోగుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు, కేటీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ఆడియో-విజువల్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**